# ఖనిజము - ధాతువు

పల్లవి : భూమి భూమి భూమి
లోహాల ఖనిజాల పుట్టిల్లు ఈ భూమి ॥భూమి॥

చరణం: ఆక్సైడులు సల్ఫైడులు
కార్బొనేట్లు బై కార్బొనేట్లు
ఫ్లోరైడులు క్లోరైడులు
సల్ఫేటులు మరి నైట్రేటులు

లోహాల ఖనిజాలు ఎన్నున్నా గానీ
అన్నీ ఖనిజాలు ధాతువులు కావు ॥లోహాల॥

లాభసాటిగా లోహాన్ని
ఎక్కువ మొత్తంలో సులభంగా
పొందవీలయ్యే ఖనిజమే కదా ధాతువు ॥భూమి॥

చరణం: భూమి లోపల గనుల నుండి
వెలికి తీస్తారు ఖనిజాన్ని
ధాతువుతో కలిసి పోయిన
రాళ్ళు మట్టి మలినాలుండును

ధాతువుతో కలిసున్న మలినాలను
తొలగించి లోహాన్ని పొందుతారు ॥ధాతువుతో॥

గాఢ పరచుట సంగ్రహించుట
శుద్ధి చేయుట ఇవే కదా
లోహసంగ్రహణ పద్ధతిలో ఉన్న దశలు ॥భూమి॥

రచన
వి.నాగమూర్తి

IGNITE PHYSICS
THINK BETTER
ignitephysics.weebly.com

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : ignitephysics.weebly.com